విశాలాంధ్ర సాహితీ సువర్ణం

"చీకటియిన వెల్గు"

—పరాణపండ రంగనాథ్

"ఆ పూవుతు" మంటూ 'యిల్లకు' రవ్వేళాయి. మైసూరుగిత్తలు పరుగెత్తినట్లు ఒక పార్టీవారు ప్రచారం చేస్తున్నారు. వంద కళ్ళాణి దోడు తీసుకున్నట్లు పరోక్ష పార్టీవారు విశ్వాలిస్తే యెద్దులు గురాలు భారత యుద్ధ కాలంనాటికి. పెరిగిపోతున్న నాగరికతకు, పాలింపబడుతున్న ప్రజాస్వామ్యానికి విఘ్నమని 'మోటారు సైకిల' గుర్తు వేసుకున్న ఇండిపెండెంటు' అభ్యర్థి 'రాకెట్' వేగంతో దూసుకు వెళ్తున్నాడు. ఏవీరి చూచినా రాజకీయ చైతన్యమే. ఏ యిల్లు చూచినా పరస్పర భావనార్థాల కూటమే. ఏ నోట విన్నా రాజకీయాలే!

అవును మరి...

ప్రజాస్వామ్యం అందరికీ మాట్లాడే హక్కు నిచ్చినది, ప్రతివానికీ యిది ఒక ప్రత్యేకావకాశం.

గ్రామం గ్రామమంతా మహోత్సాహంతో మందరమై పని చేస్తున్నది.

గత పదిహేనేళ్ళుగా తమ వియోజకవర్గం నుండి గెలిచి, యే పని సాధించని (స్వప్న యోజనం పొందిన) అభ్యర్థిని యీ సారి ఓడించి, అత్యుదయ భావాలుగల అభ్యర్థిని (అతనే వంతకళ్ళాణి గురం గుర్తు అభ్యర్థి) గెలిపించాలనే దీక్షతో పని చేస్తున్నది గ్రామం.

గ్రామం నిశ్శబ్దంగా వుందంటే మొత్తమంతా అని కాదు. అనేక ప్రతి విషయాలకి, స్వపర పక్షాలు అంటాయి కద - అందులో యే పక్షం యెక్కువ పని చేస్తుంటే ఆ పక్షమే గ్రామ మంతాం. అలాగే గ్రామంలో కొందరి పెద్దల ప్రభావం నుండి తప్పుకొనలేని, కొందరి మాట మాటాడ చెరిపోతాయని భయంతో అధికార పక్షం దిక్కైనా యిచ్చిన అభ్యర్థి తరపున కొంత జనాధా పని చేస్తోంది.

అసలా గ్రామం వియోజకవర్గంలో కీలక స్థానం వహించినది. గ్రామం యిలా యెటుకు తిరిగి పని చేస్తుంటే, ఆ గ్రామ ప్రభావం యితర గ్రామాలకు ప్రాకి, పరిస్థితులు కాలుమారయే సూచనలు కన్పించాయి అధికార పక్షం అభ్యర్థి కాలూరి హితైషి వర్గంలో యీ మార్పు వంత జనం లేవదీసింది. పంచ్‌భవడే మనస్సుకే అలోచనలు, మనస్యా పరిష్కారం మార్గాలు కన్పిస్తాయి వారి అలోచనలుజరగడానికి మొంతో కాలం పట్టలేదు.

విదేశాలలో పెట్టి, ఎవరి కళ్ళ పడకుండా విమానయానమో, నౌకా యానమో చేసి భారత దేశంలో అడుగుపెట్టి, యెవరికీ తెలియకుండ తన విజయను సందిలలు, పంచించాలని చేసుకున్న 'కరెన్సీ' తన్నెపల్ల గుడ్డలు విప్పుకొని పని రోడ్డులో నగ్న నృత్యం మొదలు పెట్టింది.

'కరెన్సీ' కామిని పెదవి విరచుకుని, అంగాల వింత కోరలు చూస్తున్నప్పుడు అమె నందు కోవాలని, అందుకొని అనందం పొందాలని ఆ అనందంలో మేను మరిచి పోవాలని యెదురుచూస్తుంది—! అందరి కుంటుంది... ఎందుకుంటుంది—?

జీవనాధారాలపాలకు అతీతంగా ప్రజకడం లేదు మనిషి. సుఖము, దుఃఖము అతని కున్నాయి. వాటిని సమంగ సహించడం పరిణతి' రావని అంటే, తన సుఖంకోసం యేమైనా చేయడం మానవ తత్రిత చెప్పన్న సత్యం. ఆ సత్యం మందిని కాదని తెల్పినా, అందిన అవకాశాన్ని సుఖాన్ని కాలదన్నుకోవటానికి ధైర్యం. ఆశయ సాధనకోసం, దీక్షకోసం సుఖాన్ని త్యాగం చేయగల విగ్రహం సామ్యాదిరోలేదు. కడుపు నిండని మనిషి త్యాగాలు, దీక్షలు చేయాలను కున్నా చేయలేడు. అతన్ని పరిస్థితులు వంచి స్తాయి. "కూడు, గుడ్డ, కొంచెం" యీ మూడు కనీసావసరాలతో బాటు సంపాదన లతో, పెరిగిపోతున్న సంసార భారాలను అదుపులో పెట్టుకొనేందుకు సామాన్య జనానికి కావాల్సింది డబ్బు. వారి సమస్యలకు పరిష్కారం డబ్బు.

ఈడు వచ్చిన కూతురు పెళ్ళికి డబ్బులేక బారవడే 'రిటైర్డ్ టీచరు' ఆ సమయంలో కావాల్సింది డబ్బు.

తమ్ముడూనే ఉద్యోగానికి ఇట్టలే పరిగ కొనలేని నిరుద్యోగి కొడుకు పరీక్షకు ఫీజు కట్టాలంటే ఆ సమయంలో కావాల్సింది డబ్బు—

రోగంతో తీసుకుంటున్న భార్యకు వరి దైన మందులు, పోషకాహారం కొనాలంటే పేద కూలీకి సమయంలో కావాల్సింది డబ్బు—

అందుకే 'కరెన్సీ' సుందరి నగ్ననృత్య ప్రభావంలో అందరూ పడిపోయారు.

నీతిన్యాయానికి పెరగాలని ధర్మవన్నాలు పలికింది. సర్వమానవ హృదయాలమీద సుహృద్భావం కల్గించుకున్న వక్తంవారే ప్రభుత్వాధికారులు కావాలని అల్లరి గుడ్డ ఇడా నాయకులు యీ 'కరెన్సీ' సుందరి నగ్ననృత్యం యేర్పాటుచేయడం ప్రజలకు బాధనిచ్చింది-కాని-సమాజంలో యేర్పడ్డ విరాగా విప్లవాహాలు, ఒక విధమైన స్తబ్ధత మనిషి విలాచేస్తున్నాయని వారేపట్టారు.

'కరెన్సీ' కామిని దిగంబరనృత్యం వియోజకవర్గం మారుమూల గ్రామాల నుండి ప్రారంభమై అంతా సాగింది. అయినా వారి పెనుకనే వంతకళ్ళాణి పార్టీవారు ప్రజా వాహినిలో రేపుతున్న భావాలు అధికారపక్షం ప్రయత్నాలను తమ్ము చేస్తున్నది.

"బోదరులారా! పొలంలో గుప్పెడు విత్తులు జల్లి మనసెంత క్రమవలాన్ని గ్రహిస్తాం! అదే రీతిగ అదే తీరుగ మనకు డబ్బులిచ్చి 'ఓటు' కొనుక్కుంటున్నవారు, తర్వాత మనసుండి మిక్కుటమయిన ప్రతి ఫలాన్ని ఆశిస్తారు. అంతేకాదు - "మేము కొనుక్కున్నాం. మీరు అమ్ముడు. అంతటితో పని...ఈనని కావాలి-అవనికావాలి! అంటే ఉరకడు" అనే సమాధానాన్ని మనంవినవలసి వస్తుంది. ఇది యెంత మాత్రము తగదు.

'ఓటు' బజారులో అమ్మే, కొనే వస్తువు కాదు. అది మానవాభివృద్ధికి, దేశ ప్రగతికి కావాల్సిన వస్తువు.

ఓటు నమ్మకం. కొనుక్కోవడం మన అభివృద్ధిని మనం కొరుకొనక పోవడమే! మనం కూర్చున్న కొమ్మను నరుక్కోవటమే యవుతుంది. ఆలోచించండి - అది కారం కంచుకోటలో స్థాన్ధం సుందరితో రాక్షసరతి జరిపే వారిని ప్రోత్సహించడమో వెన్నెల జగం సృష్టించి చమతను అవమానించుకోవడమో! తేల్చుకోండి—

'కరెన్సీ' సుందరి దిగంబర నృత్యం అరంభించిన మూడవనాటి రాత్రి జరిగిన కూలీల సమావేశంలో యువనాయకుడు సూర్యం చెప్పిన మాటలిని. అయస్కాంతం యినువరణను నాకర్షించినట్లు పాటక జనంలో సూర్యం మాటలు బాగా పని చేశాయి.

'కరెన్సీ' సుందరి నగ్న నృత్యంలో కాల్పనికానందమే ఎంచి పెట్టగలిగిన జనానాయకులు వీరనుడ్డారు. ఎత్తుపారి, విత్తులు పోయి పలితం పనుకూలకలేని వ్యర్థ చెందాను. కూలీల తిరుగుబాటు నగణాలని యత్నాలు చేయసాగారు. అవి రహస్యంగా.

తామ డబ్బు యిచ్చినా - యిచ్చినట్లు అందరికీ తెల్పినా. ఆ విషయం యిచ్చిన వాళ్ళను నిలబెట్టి అడగలేని. అడగవాధి జనా నాయకులు అక్కిన పేరై. ఎక్కి వన్నాగాలు, మంతనాలు ఆరంభించారు.

మంతనాల పలితమే కూలీపేటలో ప్రధాన వ్యక్తిమందయ్యనుతమవశంచేసుకోవడం... మందయ్య సాధా వ్యాపారానికి కావల్సిన వస్తువును యిస్తాను, వ్యాపారం పెద్దది చేసుకొందుకు డబ్బు యిస్తానని హామీని ఇచ్చాడు. మందయ్యతయారాడు.

అతనే వాళ్ళకు మంచి ఉపాయం కూడ చెప్పాడు.

ఇక పోలింగు నాలుగు రోజులుంది. అర్ధరాత్రి గ్రామం అంతా నిద్రపోతున్నది.

ప్రశాంత నిశ్శబ్ద నిశీథి అక్రమాలకు పెన్నిది. అమానవతత్వాలకు నిధి. మనిషికి యేకోరకం మైకం తెరకన్ను మనసులో మూల మూలల్లోంచి పోతున్న పరోక్ష మనిషికి మేలుకొలిపి అడించే దయ్యం చీకటి.

అసలీ చీకటి లేకపోతే పగలు వేషాలు గాడు పెట్టిన రేకనే గుర్తుగా పెట్టుకొని వాడు వేసుకొనే వారికి 'పేరూ - పూరూ' వుండదా? ఈ ఉడతేం! తన పిల్ల గానీ ఆ బురకాయకు వగలే గోతులు తీయగలరు. ఆ గోతులలో పిల్లకి - నిశ్శబ్ద తీకి విలువెట్టి సమాధి కట్టి. ఆ సమాధులపై సంతాప తీర్మానాలు చేయగల సమర్థత వాళ్ళకుంది.

అర్ధరాత్రి మందయ్య మట్టి కాల్చి తుంటూ మీసాలు మెలివేస్తూ, ఆలోచిస్తూ నడుస్తున్నాడు. కూడా మీందాడుగారి దిగాను సుబ్బయ్యగారున్నారు.

"మందయ్యా! యిదే అదను... మన వాళ్ళందరు జాగ్రత్తగున్నారా?" సుబ్బయ్య గారు మందయ్య చెవిలో గుసగుసలాడాడు.

మందయ్య తలూపాడు. ఆ ఊపు మందయ్య మనసు తలోతలకోనే వుంది.

"...వాళ్ళు రంగులు మార్చగల ఊసర వెల్లుల. తమరికోసం తమ ప్రభావంలోకి వచ్చినవాళ్ళలోకి వచ్చిన వారినూడా ఊసర వెల్లుల చేయగల శక్తి వున్నది. ఆ శక్తి వాళ్ళదికాదుతాతముత్తాతలనంపాదించి పెట్టిన దబ్బుది. వాళ్ళచేతుల్లోడబ్బు మన జీవితంలో అవసరాని పనికివస్తుంది. మన అవసరాలు యీరోజు వాళ్ళచ్చే పని రూపాయలతో తీరవు. అందుకే కార్యక్రమంగా యీ బానిస తనాన్ని రూపుమాపాలం! కాళ్ళాబేరాన నరాలకోసం కక్కుర్తిపడి, కార్యక్ష సుఖాలు విడువకూడదు!."

మందయ్య బురలో యుద్ధనాయకుడు 'సూర్యం' మాటలు తిరుగుతున్నాయి — అతనిలో కోసం ఆరాటిస్తున్నది. అందుకు కార్యాచరణం చుట్టు యిరగా కాల్తున్నది. అతనిలో ఒక ఆలోచన వచ్చింది. వెంటనే తనకు కొంచెం ముందరనడుస్తున్నసుబ్బయ్య గారి నీళ్ళ నిలిపాడు.

ఏదో కోసిన కోడిలా తన్నుకున్నాడు. సుబ్బయ్యగారు. పెద్దగా అరిచాడు. ఆయన నోరు నొక్కి. నీళ్ళ నడుపుతున్న మందయ్య కనులలో అగ్ని జ్వాలలు ప్రజ్వరిల్లాయి, తలెత్తియాడాడు. చుట్టూ పేట అంటుకున్నది. ఇళ్ళు తగలడుతున్నాయి.

తాను చెప్పిన గుర్తే అది ఎవరో కొడ్డు న్నట్లు అనుమానం అంటింతంది—" అని తన అనుమానాలు చెప్పాడు. సుబ్బయ్య గారు పెట్టిన రేకనే గుర్తుగా పెట్టుకొని వాడు అంటించేశాడు. మందయ్య కళ్ళు విప్పు లింగాలు ప్రసరించాయి. సుబ్బయ్యగారిని యెత్తి మంటలో పారవేశాడు.

ఇంకలో కోలాహలం బయలుదేరింది. మంటలు... పొగలు... ప్రజల హాహాకారాలు...ఏడుపులు...పిల్లలకోసం తల్లుల ఆక్రందనలు... వీటికోసం పడుగెత్తాడు. అహం, కార్పణ్యం రగిల్చిన యుద్ధకాష్ఠంలా పేట తగులబడింది. ఎవరో మందయ్యను తీసుకుపోయారు.

మంటలు తగ్గాయి. ప్రజల గుండెలో గుబులు చాచ్చింది వీటిలో ప్రజల్లోన్నది అగ్ని భాధితులకు అధికారపక్షం చేసినంత సహాయం ప్రతిపక్షం చేయలేకపోయింది. ప్రజలలో మార్పు. ఆమోదాడుగారి ఆలు యాయిలలో ఆనందం. కాంతి. సంతృప్తి పెరుగుతూ ప్రసరించింది.

'ఓటింగ్' పూర్తి అయింది. అయ్యాగారింట్లో 'ఫోన్' ప్రతిక్షణం మ్రోగుతూ వరి జాబు వినవస్తున్నాయి. ఆమోదాడుగారు నెగ్గారు. అదీ నాలుగువందల మెజార్టీతో!

మందయ్య అక్కడే వున్నాడు.

అయ్యగారు నెగ్గారు. ఆలవరూ అనందిస్తున్నారు. అవును...అనందమే.

కోటి గొంతుల అర్తనాదాల అనందం. అమాయక జీవుల ప్రాణాలతో, వాళ్ళ జీవితాలతో ఆటలాడి సాధించిన విజయానందం.

యజమాని పేర చేయడమే ధ్యేయంగా పెట్టుకొని., అందులో తన ఆశయ సాధనకు ప్రయత్నించిన వియోజకవర్గాలను అగ్ని జ్వాలలో మందించి...ఆ కాంతి భోగం అనుభవిస్తున్నారు.

ఇంతలో పోలీసులొచ్చారు. సుబ్బయ్య గారిని ఎందులోనికి తోసివేశారనే నేరంపై మందయ్య 'అరెస్టు' చేయబడ్డాడు.

ఈసారి మందయ్యకు శిక్ష తాంతరం చేసి, పేట తగలబడటానికి కారణం తను. కాని వారి వ్యవసాయం కోసం తనను యీ వాళ్ళు రోజాలు యిచ్చుకుడ దాచారు. నేను తప్పు పని పూర్తి అయినది. తనను నంపిస్తున్నారు. పర్వాలేదు. నేరానికి శిక్ష వుంది.

మందయ్య జైలుకు నడిచాడు. వెనకాల సూర్యం వచ్చాడు. "మందయ్యా! కాంతి కనబడదు. చీకటిగ మారుతుంది. అలానే చీకటిపోయి - కాంతిగ మారుతుంది. ఈ రెండు నడుమ జరిగే విధానమే మానవ జీవితం." సూర్యం మందయ్య భుజంతట్టి వెళ్ళిపోయాడు.

లోకమంతా చీకటిగ మారింది.

25 భాషలు నేర్చిన సోవియట్ విద్యార్థి

—నైనా బతలోవా

ప్రవగిసి 25 విదేశీ భాషలు మాట్లాడు కాడు తడుపుకాడు కాని తనకు రష్యన్ భాషగాక నిజంగా రెండు భాషలే వచ్చు నంటాడు.

"అయితే మిగతా 23 భాషలు నంగతి ఏమిటి?" అని వేనతని ప్రశ్నించాను.

"ఆ భాషలను నేనూరికే తడవగలను (వాయగలను అంతే, కాని నాకు నిజంగా బాగా తెలిసిన భాషలు రెండే. స్వాహిలీ" అన్నాడతను.

"అంటే మీ ఉద్దేశం ఏమిటి?" అని అడిగాను.

"అంటే ఏమీలేదు నేను ఆ రెండు భాషలలోనూ ఆలోచించగలను, ఒక్కొక్క సమయం స్వాహిలి భాషలో కలలుగూడా గంటాను, నేను ఇంగ్లీషు, ఫ్రెంచియన్ అర్మన్, పోలిష్, ఇటాలియన్, జపనీస్, బెలారస్ భాషలను ధారాళంగా మాట్లాడ తాను. ఫ్రెంచిస్పానిష్, పోర్చుగీసు, అర్మేనియన్ అరబిక్ భాషలపైనాటంత బాగా రావు" అన్నాడు.

"తడవడం నంగతి ఏమిటి?"

ఇల్లేయిన్, స్విస్యన్, క్రోషియన్, చెక్, డచ్, కజక్, బిస్కీర్, ఆంగ్ల లైన్, ఉర్దు, అఫ్రికన్స్ భాషలు బాగా తడవగలను.

'ఒక కొత్త భాషను నేర్చుకోడానికి మీకు ఎంతకాలం పడుతుంది?'

'పది రోజులనుంచి మూడు నెలల వరకూ పడుతుంది. అన్ని టికంటె ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు నేర్చుకోడానికి ఎక్కువ కాలం పట్టింది. అర్మేనియన్ భాష నేర్చుకోడానికి 10 రోజులే పట్టింది"

'మరి భాషా శాస్త్రజ్ఞుడా?"

"కాదు మాస్కోవిశ్వవిద్యాలయంలో నేనొక భాషా శాస్త్ర విద్యార్థిని. ఇతర భాషలు నేర్చే శాస్త్ర గ్రంథాలు నన్నిటిని ఎలాంటివిఇబ్బందులేకుండా తడవగలగడం కోసం నేను నేర్చే భాషలను నేర్చుకున్నాను.

"ఈ విదేశీ భాషలను నేర్చుకోడంలో మీరు అనుసరించే పద్ధతి ఏమిటి?"

మొదటిసారి ఇతరులు వాటిని తడి వినుటకు వస్తాయి. వెంటనే ఆ భాష మాట్లాడాడానికి ప్రయత్నిస్తాను. తరువాత, నేను నేర్చుకునే భాషలోని వాళ్ళకి రష్యన్ భాషా సాహిత్యం తరువాతనే ఆ తరువాత బాగా సాధనచేస్తాను. చివ్వ టం నేను ఉపయోగిస్తాను. స్పీడిష్ భాషలను అధ్యయనం చేస్తున్నాను" అన్నాడు ఇవగెని.

లూథర్ కింగ్ హత్య

(6 వ పేజీ తరువాయి)

నిత్యమూ నగరంలోని దుకాణాల్లోనుండి పిస్టల్‌లూ, రాపిస్, పెద్ద విన్న దిన్న వస్తువులూ దొంగిలించేసూట వాస్తవమే. కాని పెలిక్యాన్ అనుకున్న ఒక పెద్దపాలీ అందు కండ్లుగప్పి దొంగిలించడమంటే నమ్మట మెలా?

ఇక హత్య జరిగిన సమయంలో పోలీసుల ప్రవర్తన. హంతకుణ్ణి పట్టుకొనడానికి కాల్పులు విపిపించి దిగా పోలీసులు పరుగెత్తుతారని ఎవరైనా అనిస్తారు. కాని దీనికి పూర్తి విరుద్ధంగా పోలీసులు ప్రవర్తించారు కాల్పిన స్థలానికి ఎదురుపడిగా వాడు పరుగెత్తాడు.

ప్రత్యక్ష సాక్షులు

లూథర్‌కింగ్‌హత్య సందర్భంలో రెవరెండ్ జెస్సీ జాక్సన్ కింగ్‌ప్రక్కనే వున్నాడు. ఆయన ఇలా చెప్పాడు.

"తుపాకీ రెండు దెబ్బకు కింగ్ కూలిపోయాడు నేను ప్రక్కకు తిరిగేంతలో పోలీసులు నలువైపులనుండి కమ్ముకొన్నారు. కాల్పులు ఏ దిశనుండి వచ్చాయని నన్ను అడిగారు. మీ వెనుక నుండేనని నేను సమాధానం చెప్పాను. హంతకుడు కాల్పిన దిశగా పోలీసులు పరుగెత్తడానికి మాను కాల్పులు జరిగిన ప్రాంతానికి పరుగెత్తుచున్నారు."

హంతకుడు పారిపోవడానికి పోలీసులు ఈ విధంగా తోడ్పడ్డారు.

ఈ హత్య జరిగే సమయానికి రెవరెండ్ జాక్సన్, చికాగో నగరంనుండి తప్పిన ఏకైక నల్లజాతి విద్యార్థులు బెన్ బ్రాంచ్ కింగ్‌కు వరకటం జీప్తున్నాడు ఈ విధంగా ఈ హత్యోదంతంలో బెన్‌బ్రాంచ్ మరొక ప్రత్యక్ష సాక్షి! అతడిలా చెప్పాడు

"నీకికి అనరిపైపుకు ఉన్న కొండమీద నుండి కాల్పులు, నేను మెడ పైకెత్తి చూసే ఉన్నటికి పోలీసులు, పట్టణ పరిసర ప్రాంతాలు అన్ని వైపులనుండి పరుగెత్తుతున్నారు అని చెప్పాడు.

"నేను పోలీసులను నిందపలేదు. ఆ ప్రాంతమంతటా వారే ఉన్నారు" అని జాక్సన్ చెప్పాడు.

లూథర్‌కింగ్ కారు డ్రైవరు పోలీసన్ జాన్స్ మూడవ ప్రత్యక్షసాక్షి. హంతకుడు తుపాకీ కాల్పులు జరపడానికి కొద్ద క్షణాల ముందుగానే నలుగురు పోలీసు అధికారులు ఒక పోలీసుకారులో ఆ మార్గంలో వెళుతున్నారని చెప్పాడు. కాల్పుల అనంతరం, "ఒక వ్యక్తి ముఖంమీద ఏదో తెల్లగా వున్నవాడు దొంగ నిక్కుడు నిక్కుడూ అనేది కడంగా మెల్లగా చీకటి మసుగులో నడిచిపోవడం కనిపించిందని ఆ డ్రైవరు చెప్పాడు.

ప్రధానమైన ఈ ముగ్గురు ప్రత్యక్ష సాక్షులు చెప్పే కథనాన్ని పరిశీలిస్తే, అది కాల్పు చేసేటి కేవలం కట్టు కథ అని బోధ పడుతుంది.

హంతకుడు పోవ హోటలుండి కాల్పి నట్లుగా బోధపడుతుంది. పోలీసు కాదు ఆ ప్రాంతానికి వచ్చిన వెంటనే, పోలీసు ఇన్నుస్థానం నుండే ఆ హంతకుడు కాల్పి నట్లుగా భావింపవలసి వుంటుంది.

దీనిబట్టి తేలేదేమంటే పోలీసుగానీ లేదా అధికారు కిరాయికి తీసుకోబడిన వ్యక్తిగానీ లూథర్‌కింగ్‌ను కాల్చివేయడం స్పష్టమౌతుంది.

ముసుగు

డల్లాస్‌నగరంలో కెన్నెడీ హంతకుడంతగరం అధికార్లు చెప్పిన కట్టుకథలాగే. కింగ్ హత్యానంతరం అధికార్లు చెప్పే కట్టుకథ కూడ వుండడం విచిత్రం

లూథర్‌కింగ్‌కు తుపాకీతుండు తగులుతూనే అగాయంనుండి రక్తం చిమ్ము నారంభించింది. రక్తస్రావం అవడానికి అతన సహచరులు రెండు తుండుగుడ్డలను ఒత్తి పట్టారు. అంబులెన్సుకోసం ఎన్ని మార్లు ఫోను చేసినా అంబులెన్సు జాడలేదు కింగ్ ప్రాణసంరక్షణకు ఒక్కక్షణంకూడా అమూల్యమైంది. ఈ పరిస్థితిలో అతన సహచరులు చేసేదేమీ లేకపోయింది.

ఆ ప్రాంతంలో ఉన్న పోలీసు వారిని సాయమైన పోలీసు బృందంకాని ఒక్క అంబులెన్స్ కాని దొరకలేదు.

15 నిముషాలంతపైగా లూథర్ కింగ్ శరీరంనుండి ధారాళంగా రక్తం స్రవిస్తూనే వుంది.

చివరకు అనరేవన్ జరిగినప్పటికి అప్పటికే కాలాతీతమైంది ఆ పదిహేను నిముషాలలో అత్యవసర వైద్యచికిత్స జరిగి వుంటే లూథర్ కింగ్ జీవించి వుండేవాడు కాని శత్రువుల దురహంకారులైన మెంఫిస్ అధికారులు లూథర్‌కింగ్ మరణించాలని ఉద్దేశంతోనే ఈ విధంగా అంబులెన్సు రాకుండా, డాక్టరు దొరకకుండా ఆలస్యం చేశారు. వీళ్ళే ప్రజల ప్రియతమ నాయకుణ్ణి పొట్టన పెట్టుకున్నారు.

తల్లిని బంధించినట్లుగా, లూథర్ కింగ్‌ను హత్యచేసిన అనామకుడు తాను ఏమి ఎరుగనని ప్రపంచాన్ని నమ్మింపజేసేందుకు ప్రయత్న ప్రయత్నాలు జాతీయ నాయకులు క్రింద పిలిచి పంచాన దినం ప్రకటించారు.

లూథర్‌కింగ్ బతికున్న రోజుల్లో వారి సారెమో జైలు నిర్బంధాలూ, మానసికంగా గురిచేసిన అమెరికా ప్రజాస్వామ్యం అయనను పొట్టన పెట్టుకున్నతర్వాత జాతీయ నాయకుడిగా గౌరవిస్తోంది.

(ప్రాచ్య ప్రిడ్డి పత్రికల సౌజన్యంతో)

CHANGE OF NAME

Mamidipaka Krishnamurty, RMS Sorter Vijayawada - 3 (Son of Ramakotaiah and adopted Son of Venkata - Brahmaiah) Will hereafter be Known as Mamidipaka Rama Krishna Rao.

రు. 700 లు సంపాదించండి

రు 125/.లు అదిగంగ'బోర్డు పెరికింగ్. ట్రాన్సిస్టర్ అమ్మి నెలకు రు. 700. లు అపైన సంపాదించండి. పాంపిల్ ట్రాన్సిస్టర్ మరియు ఉచిత వివరములకు వ్రాయండి.

The Manager (VAV - 68)
P. Box 1307. DELHI - 6

వాయువాలపద్ధతిట్రాన్సిస్టర్

స్టాండర్డు 88' పోర్టబుల్ 3 బాండ్ ఆర్ పరర్డ్ ట్రాన్సిస్టరు పగిలిపోవు ఒక్క పీడలేని ప్లాస్టిక్ కాబినెట్‌లో నెలవారీ రు. 15/- ఇ పద్ధతిని అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.

TOKYO AGENCIES (V.A.)
Post Bag 11, New Delhi-1.

డాక్టరుగా మండండి

పోస్టుద్వారా హోమియోపతి నేర్చుకొని యం. హెచ్. డి. డిప్లొమా పొందండి. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

Hind Homeopathic College,
(V. A. H.) Sonepat, Haryana

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

కలప వేలము నోటీసు

ఈ క్రింద సుదహరించబడిన ప్రభుత్వపు కంప భద్రాచలము సౌత్ డివిజన్ జిల్లా పారెస్టు ఆఫీసరువారిచే బహిరంగ వేలము, పోతవరము కాంపు రేంజ్లో 30పోలకడ్డ 25.4.1968 30—5—68. 15—6—68 తేదీలలో ఉదయం 11 గంటల నుండి బహిరంగముగా వేలము చేయబడును.

కూపవరము, పోతవరము కాంపు :

చేరు పరియు ఇతర జాతులు	113 2700 చ.మీ. (4100 చ. అ.)	25—4—68
	దిలో	30—5—68
	దిలో	15—6—68

రేకపల్లి :

చేరు పరియు ఇతర జాతులు	326.5400 చ.మీ. (8000 చ. అ.)	30—5—68

వేలము వరతులు మొదలగు పూర్తి వివరములు భద్రాచలము సౌత్ డివిజన్ జిల్లా ఫారెస్టు ఆఫీసరువారిని కూపవరము రేంజి ఆఫీసునుండిగాని పొందవచ్చును.

(సం) యమ్. ఏ. హఫీజ్,
భద్రాచలము సౌత్ డివిజన్,
భద్రాచలము.

కళ్లకు గంతలుకట్టుకున్నా గాని

—మధిర భానుమూర్తి

అవధానా లెందుకు వాకు అన్నవస్త్రాల్లేనప్పుడు ;
అర్ధాంతర వ్యాసాలెందుకు - బ్రతుకే అధ్వాన్నపై పోతున్నప్పుడు
గానుగెద్దు జీవితాన్ని కళ్ళకు గంతలు కట్టుకుని కూడా
లాగలేకపోతున్నప్పుడు ;

నా చుట్టూ ప్రజ్వలించే అవినీతిని, లంచగొండితనాన్ని
భయమూ, భక్తీ, సిగ్గూ, కరమూ లేకుండా చేసే అన్యాయాల్ని,
తోటి మానవుల్ని కొరుక్కు తినే నరమాంస భక్షకుల్ని
అధర్మంగా పదవు లాక్రమించిన ప్రభుత్వాధినేతలు
అన్యాయంగా ఉరితీసిన దేశభక్తుల మృత కళేబరాల్ని,
ఆ అక్రమాల నాపుచెయ్యలేకపోయిన అత్యాధునిక
నాగరిక ప్రపంచాన్ని.

ఇదంతా చూసి సహించలేక ఆక్రందించిన అసమర్థుల ఆక్రందాల్ని
చూడకుండా కళ్ళకు గంతలు కట్టుకున్నాగాని
లాగలేక పోతున్నా నీ గానుగెద్దు జీవితాన్ని
'సుజలాం, సుఫలాం, సస్యశ్యామలాం !' అయిన భారత భూమిలో
జలాలకి, ఫలాలకి, తిండి గింజలకి, గంజినీళ్ళకి
మొఖంవాచి వస్తులుంటున్న వాళ్ళని
వస్తులతోనైనా యాంత్రికంగా గార్హస్థ్య జీవితం
నిష్కామ కర్మగా (ప్రతిఫలాపేక్ష లేకుండా) -
నిర్వహించు కొస్తున్నాగాని
కామితార్థాల్నిచ్చే కరుణామయుని వరప్రసాదంగా
పుట్టుకొస్తున్న సంతుని
వాళ్ళని వాళ్ళ కాళ్ళమీద నిలబెట్టలేక కలియ దొక్కు
కుంటున్న నిష్కామకుల్ని
చూడకుండా కళ్ళకు గంతలు కట్టుకున్నాగాని
లాగలేక పోతున్నా నీ గానుగెద్దు జీవితాన్ని !
ఆధ్యాత్మిక చింతనామృత సోపానాల మీదుగా
ఆకా పొధాల్నెక్క దల్చుకున్న అంధులను చూడలేక,
'నాకు పోనినవాడు నీకు పొయ్యక పోతాడా !' అని
'మనం నిమిత్త మాత్రులం, ఆడించేదంతా ఆయనే' నని
'మనం ఎంత గింజుకున్నా ఆయన అనుజ్ఞలేనిదే ఆవ
గింజంతైనా ఒరగ'దని
'ఎట్లాగూ ఫలితం మన అధీనం కాదుగనక పురుషకారం
మనపని కా'దని
వాడు ప్రవచించే వాక్యాలను వాడు ప్రబోధించే నీతులను వినలేక
కండ్లకూ చెవులకూ కలిపి గంతలు కట్టుకున్నాగాని
కాలం గడపటం కష్టంగానే ఉంది
తీర్థాల్లోనూ దేవాలయాల్లోనూ పెరిగే రద్దీని
భక్తసందోహంగా జమకట్టలేక
ఆట విడుపుగా ఆరోజున ఆ త్రొక్కిసలాటలో కామ్యార్థ ఫలసిద్ధికై
తహతహలాడే ట్రాన్సిస్టరెంట్ తడి చీరలు పెర్లిన్ చొక్కాలు
పడే అవస్థలను చూడలేక
ఇదంతా భక్తో, రక్తో ఇదమిత్థంగా తేల్చుకోలేక
కళ్ళకు గంతలు కట్టుకున్నాగాని కష్టంగానే ఉంది రోజు గడపటం !
పరి వ్రాజక ప్రజలు పెరిగి పోతున్నారు
పర భాగ్యోప జీవులు బహుధా విస్తరిస్తున్నారు !
స్వార్థపరుల సంఖ్య అసంఖ్యాకంగా పెరిగిపోతోంది !
న్యాయాన్ని నాలుగు విలువలకోసం గొయ్యితీసి కప్పివే
అన్యాయం అధిపత్యం వహిస్తోంది !
క్రమాన్ని వక్రమార్గం పట్టించి అక్రమం అజమాయిషీ చేస్తోంది !
నిన్న మొన్నటి దాకా మిన్నంటుకున్న ధరలు ఈనాడు
దండమండలం దాకా దూసుకు పోతున్నాయి
మన గ్రహచారం బాగుండక పోతే మిగిలిన గ్రహాల
దాకా కూడా పయనించవచ్చు ధరవరలు !
పెరగని ఆదాయాలకూ పెరిగే ఖర్చులకూ
సమన్వయం కుదరక పతమత మవుతున్నారు ప్రజలు !
మారే ప్రభుత్వాలతో పాటుగా పార్టీలు మార్చలేక
'ఇద'యి పోతున్నారు స్వార్థపరులు !
ఇదంతా ప్రగతో అధోగతో
నాగరికతో, అనాగరికతో
మానవతో, పశుపవృత్తో
అంత సులభంగా తేల్చుకోవటం కష్టం !
అందుకే అనిపిస్తోంది -
కళ్ళకు గంతలు కట్టుకున్నాగాని లాగలేకపోతున్నా
నీ గానుగెద్దు జీవితా'న్నని !

శ్రమజీవి

షిలం: పి. యస్, ప్రభాకరరెడ్డి.

నివాళి

నాయకులకు రక్షలేని
నాగరిక దేశంలో
మార్టిన్ లూథర్ 'హత్య'
మానవతకి తలవంపులు.

బానిసలు మని నిట్టూర్చే
పాపురాలు నీ కోసం
ప్రపంచపు నలుమూలల
బారులు తీర్చిన పనిగో !

తెల్ల కోలు గప్పుకొన్న
నల్లగుండె జాత్యాంధులు
నీ అశువులు బలిగొన్నా
నీ ఆశయం చంపలేరు -

ఈ పోరాటం నేటిది
ఈ పోరాటం ప్రజలది
జాత్యాంధుల వెలివేసే
జగతిలోని ప్రతి వానిది.

నల్లని నీ చర్మం దాచిన
తెల్లని నీ హృదయంలో
వికసించిన గులాబీలు
విశ్వశాంతి గుబాళించె.

జాతి దురహంకారంపై
జయభేరిని మ్రోగించిన
మార్టిన్ లూథర్‌కింగ్
మరువరాని మహామనీషి

నీ నీగ్రో తమ్ములకై
నీ జీవిత మర్పించిన
త్యాగమూర్తి నీ కివే
జగజ్జనుల - నీవాళులు.

— మురారి

తెలుగులో
గోర్కీ పుస్తకాలు

నా బాల్యసేవ	398 పేజీలు	రు. 3-20
నా ప్రపంచం	380 ,,	రు. 6-00
నా విశ్వవిద్యాలయాలు	170 ,,	రు. 1-70
డాలరు పిశాచం	58 ,,	రు. 1-60
అమ్మ		రు. 3-00

పోస్టేజి అదనం

ప్రతులకు

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, పిబూకోడ్. విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్త